**ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలు ( సీతంపేట బాలురు, బాలికలు , మల్లి బాలురు , పెద్దమడి బాలురు ) గురుకుల కళాశాలలు / ప్రతిభా కళాశాల (సీతంపేట బాలురు, బాలికలు , మల్లి బాలురు, పెద్దమడి బాలురు ) ఏకలవ్య మోడల్ పాఠశాల (భామిని, మెళియాపుట్టి ), మిని గురుకులం ( సీతంపేట, కారిగూడ ).**

2026- 27 విద్యా సంవత్సరమునకు మరియు తదుపరి టెండర్లను ఖరారు అయినంత వరకు కూరగాయలు/ ఫ్రూట్స్/ చికెన్ (స్కిన్ లెస్) / పాలు (కేవలం EMRS మాత్రమే) సరఫరా చేయుటకు.

## టెండర్ల నియమ నిబంధనలు

1. కూరగాయలు / ఫ్రూట్స్ / బాయిలర్ చికెన్ (స్కిన్ లెస్)/ పాలు టెండరు ఫారములు ప్రతి ఐటమ్ కు వేరువేరుగా టెండర్ షెడ్యూల్లు గురుకుల పాఠశాలలు/ కళాశాలలు/ ఏకలవ్య మోడల్ పాఠశాలలు / మిని గురుకుల విద్యాలయాలలో పనిదినములల్లో రూ.500/- లు నగదుగా చెల్లించి పొందవచ్చును.

2. ధరావత్తు డి.డి. జతచేయవలసిన వివరములు :

| క్రమ సంఖ్య | పాఠశాల/ కళాశాల పేరు | కూరగాయలు EMD | ఫ్రూట్స్ EMD | చికెన్ (Skin Less) EMD | Milk EMD | డి.డి. payble at బ్యాంకు పేరు |
|---|---|---|---|---|---|---|
| 01 | Principal, APTWRS (Boys) Seethampeta | 50,000/- | 20,000/- | 20,000/- | ... | SBI సీతంపేట |
| 02 | Principal, APTWRS (Girls) Seethampeta | 50,000/- | 20,000/- | 20,000/- | ... | SBI సీతంపేట |
| 03 | Principal, APTWRS (PTG-Boys) Malli | 50,000/- | 20,000/- | 20,000/- | ... | SBI పాలకొండ |
| 04 | Principal, APTWRS (Boys) Peddamadi | 50,000/- | 20,000/- | 20,000/- | ... | SBI పలాస |
| 05 | Principal, APTWR Jr College (Boys) Seethampeta. | 40,000/- | 20,000/- | 15,000/- | ... | SBI సీతంపేట |
| 06 | Principal, APTWR Jr College (Girls) Seethampeta. | 40,000/- | 20,000/- | 15,000/- | ... | SBI సీతంపేట |
| 07 | Principal, APTWR Jr College (Boys) Peddamadi. | 30,000/- | 20,000/- | 10,000/- | ... | SBI పలాస |
| 08 | Principal, APTWRCOE (PTG-Boys) Malli | 30,000/- | 20,000/- | 10,000/- | ... | SBI పాలకొండ |
| 09 | Principal, EMRS Bhamini | 40,000/- | 20,000/- | 20,000/- | 25,000/- | SBI కొత్తూరు |
| 10 | Principal, EMRS Meliaputti | 40,000/- | 20,000/- | 20,000/- | 25,000/- | SBI పాతపట్నం |
| 11 | Head Master cum Warden, Mini Gurukulam, Seethampeta | 30,000/- | 20,000/- | 10,000/- | ... | SBI సీతంపేట |
| 12 | Head Master cum Warden, Mini Gurukulam, kariguda | 30,000/- | 20,000/- | 10,000/- | | SBI సీతంపేట |

3. టెండర్ ఫారలను సీల్డు కవరులలో పొందు పరచి ధరావత్తు డి.డి. జత చేసి సదరు కవరుపై వివరాలు పేర్కొని తే **18-08-2026** దిన **సాయంత్రం 05.00 గంటలు లోగా** గురుకులం సెల్, ఐ.టి.డి.ఎ సీతంపేట నందు అమర్చబడిన టెండర్ బాక్స్ లో వేయవలెను.
4. సీల్డు టెండర్లను శ్రీ ప్రాజెక్ట్ అధికారి/ కొనుగోలు కమిటి చైర్మన్, సీతంపేట వారి అదేసానుసారంగా **తేది.19.08.2026, ఉదయం 10.00**.గం.**లకు** హాజరగు టెండరదారులు సమక్షములో ఐ.టి.డి.ఎ, సీతంపేట, కార్యాలయములో తెరవబడును. కమిటి వారి నిర్ణయానుసారంగా టెండర్లు నిర్ణయించబడును.
5. EMD సొమ్ము పై వడ్డీ చెల్లించబడదు.
6. టెండరు ఫారం నందు చూపబడిన కూరగాయలు , పండ్లు, పాలు మరియు బాయిలర్ చికెన్ (స్కిన్ లెస్) సరఫరాలను శ్రీ ప్రిన్సిపాల్/ డిప్యూటీ వార్డెన్ వారి మెనూ ప్రకారం ఇచ్చిన ఇండెంట్ ను పురస్కరించుకొని తప్పని సరిగా సంబందిత వసతి గృహమునకు సరఫరా చేయవలసియుండునని తెలియజేయడమైంది
7. కూరగాయలు , పండ్లు, పాలు మరియు బాయిలర్ చికెన్ (స్కిన్ లెస్) సరఫరాలో అలసత్వం చూపిన, తాజా సరుకు సరఫరా చేయకపోయిన యెడల మూడు నోటీసులు ఇచ్చి వెంటనే టెండరు రద్దు చేయుటే గాక కట్టిన ధరావత్తు సొమ్ము ప్రభుత్వ ఖజానాకు జామ చేయబడునునని గ్రహించగలరు అంతేకాకుండా 05 సంవత్సరాలు ఏ ఒక్క ప్రభుత్వ టెండర్లు నందు పాల్గొలేకుండా నిషేధిస్తూ, బ్లాక్ లిస్టు నందు వారి పేరు నమోదు చేయబడును.
8. సరఫరా చేసిన కూరగాయలు , పండ్లు, పాలు మరియు బాయిలర్ చికెన్ (స్కిన్ లెస్) యొక్క అరువు బిల్లును వెంటనే డిప్యూటీ వార్డెన్, ప్రిన్సిపాల్ గారి ఆమోదంతో సంబందిత వసతి కార్యాలయమునకు సమర్పించవలెను. శ్రీయుత కార్యదర్శి, APTWREI సొసైటీ, ఆంధ్రప్రదేశ్ వారి నుండి ప్రభుత్వ నిబంధనలు మరియు ఆర్ధిక వనరులు ప్రాప్తికి నిధులు నేరుగా మీ బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగును. సరఫరా చేసిన బిల్లులకు ఏ విధమైన అడ్వాన్సులు చెల్లించబడవు.
9. ఏ విద్యాసంస్థకు తీసుకున్న టెండర్ షెడ్యూల్లు వాటికి మాత్రమే చెల్లుబాటు అగును సంబందిత పాఠశాల/ కళాశాల పేరున డిమాండ్ డ్రాఫ్ట్ (DD) రూపంలో EMD చెల్లించవలెను. ఒక విద్యాసంస్థలకు కాకుండా మరియొక విద్యాసంస్థలకు సప్లై చేయుటకు వేరొక టెండర్ షెడ్యూల్లు తో పాటు EMD కూడా తప్పనిసరిగా చెల్లించవలెను.
10. ఒక విద్యాసంస్థకు ఖరారు అయిన టెండరుదారుడును వేరొక విద్యాసంస్థలకు సప్లై చేయుటకు అనుమతి ఇచ్చు అధికారం శ్రీయుత ప్రాజెక్ట్ అధికారి/ కొనుగోలు కమిటి చైర్మన్ ,ఐ.టి.డి.ఎ, సీతంపేట వారికి సర్వాధికారాలు కలవు.

11. EMD సొమ్ము ఏ దరఖాస్తు కు ఆ సంబంధిత మొత్తం వేరు వేరుగా చెల్లించవలెను. EMD సంబందిత పాఠశాల/ కళాశాల పేరున లేని యెడల టెండర్ దరఖాస్తు తిరస్కరించబడును. అన్నిటికి కలిపి ఒకే EMD లో సొమ్ము మొత్తంగా చెల్లించకూడదు.

12. **టెండర్ షెడ్యూల్లు కు డిమాండ్ డ్రాఫ్ట్ (DD) రూపంలో మాత్రమే EMD జతపరచవలెను బదులుగా చెక్కులు జతపరిచిన అట్టి టెండర్ షెడ్యూల్లు ను తిరస్కరించబడును.**

13. విఫలమైన టెండరుదారుడు EMD సొమ్మును తిగిరి టెండర్లు ఆమోదం పొందిన ఏడు పని దినములలో ఇవ్వవబడెను.

14. దఖలు పడిన టెండరుదారుడు 2026- 27 విద్యా సంవత్సరమునకు మరియు తదుపరి విద్యా సంవత్సరము టెండర్లను ఖరారు అయినంత వరకు కూరగాయలు/ ఫ్రూట్స్/ పాలు /చికెన్/ తప్పని సరిగా సరఫరా చేయవలెను. చేయకపోయిన యెడల కట్టిన ధరావత్తు సొమ్ము (EMD) ప్రభుత్వ ఖజానాకు జామ చేయబడును.

15. దఖలు పడిన టెండరుదారుడు రూ 100/- లు విలువ గల నాన్- జ్యూడీషియల్ బాండ్ పేపర్ ద్వారా పై నిబంధనలు అంగీకరిస్తూ అగ్రిమెంట్ సమర్పించవలెను.

16. తాజా బాయిలర్ చికెన్ (స్కిన్ లెస్) వండుటకు వీలుగా ఉన్న చిన్న చిన్న ముక్కలు రూపంలో సప్లై చేయవలెను.

17. ఫుడ్ తనిఖీ అధికారులు/ పై అధికారులు పరిశీలించినప్పుడు ఇచ్చిన పదార్థాలలో ఏమైనా లోపాలు ఉంటే టెండరుదారుడు భాద్యుడు.

18. టెండర్ రేట్లు GST మరియు ఇతర పన్నులు కలుపుకొని మాత్రమే ధర కోట్ చేయవలెను. ప్రభుత్వానికి చెల్లించవలసిన పన్నులకు టెండరుదారుడు భాద్యతలు వహించవలెను.

19. APTWREIS నందు పనిచేస్తువున్నా ఉద్యోగులు గాని వారి కుటుంబ సభ్యులు గాని టెండర్లు నందు పాల్గొనుటకు అనర్హులు. అట్టి ధకలు పడిన టెండర్లు రద్దుచేసి సంబందిత ఉద్యోగులుపై క్రమశిక్షణ చర్యలు గైకొనబడును.

20. ఖరారు అయిన టెండరు ఆపివేయుటకు ఎప్పుడైనా కారణం చూపకుండానే రద్దు చేయుటకు, మార్పులు చేర్పులు చేయుటకు, కాలపరిమితి పోడిగించుటకు శ్రీయుత ప్రాజెక్ట్ అధికారి/ కొనుగోలు కమిటి చైర్మన్ ,ఐ.టి.డి.ఎ, సీతంపేట వారి సర్వాధికారాలు కలవు.